2024, ఫిబ్రవరి నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 2 సంచిక: 14

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

www.ruraleye.org



ప్రియమైన మిత్రులకు

### నమస్కారం

మార్చ్ మాసం తమసోమ జ్యోతిర్గమయ పత్రికతో మీ ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ పత్రిక ద్వారా ఎప్పటికప్పుడు ఆసుపత్రి యొక్క తాజా సమాచారం గురించి మీకు వివరించే ప్రయత్నం చేసున్నాము. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలు ఎప్పటికప్పుడు ఆధునీకరిస్తున్న నూతన నేత్ర విద్యా యంత్రపరికరాల గూర్చిన సమాచారం మీకు అందిస్తున్నాము. ఈ పత్రిక చూసినవారు మీకు తెలిసిన మిత్రులకు, వాట్సప్ గ్రూపుల ద్వారా ఇతరులకు తెలిసేలా పంపించండి. ఇందులో ఉన్న సమాచారం ఇతరులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

క్రొత్తగా కొన్న ఆపరేటింగ్ మైక్రోస్కోప్ ను జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి గారు ప్రారంభించారు. ఆసుపత్రి యొక్క 36వ వార్షికోత్సవం నిర్వహించాం. ప్రత్యేక పిల్లల విభాగం ప్రారంభించాము. మరింత సమాచారం కొరకు ప్రతినెల వచ్చే మాస పత్రికను తప్పక చదవండి, ఇతరులకు పంపండి. మీ యొక్క సహకారంతో మేము మరింత మెరుగైన నేత్ర వైద్యసేవలందించగలము. తప్పక సహకరిస్తారని ఆశిస్తూ...

**(లయన్ కొండా వేణు మూర్తి)**
చైర్మన్ – లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,
**డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి.**
Email: kvm5678@gmail.com
Mobile: 63097 20222

# కంటి ఆసుపత్రిలో ఆపరేటింగ్ మైక్రోస్కోప్ ప్రారంభించిన కలెక్టర్

తేదీ 17 ఫిబ్రవరి, 2024 రోజు ఉదయం శ్రీమతి పమేల సత్పతి జిల్లా కలెక్టర్ గారు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢేఖర్ ఉదార నేత్ర వైద్యశాలలో ఆపరేటింగ్ మైక్రోస్కోప్ను ప్రారంభించారు. ఆ తరువాత ఆసుపత్రిలోని పలు విభాగాలను చూసి మేనేజ్మెంట్ను అభినందిచారు. ఆసుపత్రి ఆవరణ చక్కగా మెయింటైన్ చేస్తున్నారని, నాణ్యతతో కూడిన వైద్యం పేదలకు అందిస్తున్నందుకు అభినందించారు. చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ హైదరాబాద్లో దొరికే సేవలకంటే అత్యంత చౌకగా లభిస్తున్నాయని, డబ్బులు పెట్టి చేయించుకునే కేటరాక్టు ఆపరేషన్లు అత్యంత తక్కువ ధరలో లభిస్తున్నాయని మరియు ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు కంటి పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు కూడా ఉచితంగా ఇస్తున్నట్లు తెలియచేసారు. ప్రతి వారం నాలుగు ఉచిత కంటి చికిత్స శిబిరాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకునే రోగులకు ఉచిత రవాణా మరియు ఉచిత భోజన సౌకర్యం కలుగచేస్తున్నట్టు తెలియచేసారు. పేద రోగులకు అందించే ఉచిత భోజన సౌకర్యం కొరకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు, కేటరాక్టు ఆపరేషన్లతో పాటు రెటిన, గ్లాకోమా మరియు మెల్ల కన్ను లాంటి సేవలు లభిస్తున్నాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, కార్యదర్శి ప్రకాష్ హోల్ల, కార్యవర్గ సభ్యులు డా. టి.మురళీధర్ రావు మరియు కోల అన్నా రెడ్డి, రాగి శ్రీనివాస్ మరియు డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.










# 37వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఉదార నేత్ర వైద్యశాల ప్రారంభించి 36 వసంతాలు పూర్తి చేసుకొని 37వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఫిబ్రవరి 20 వ తేదీ 2024 రోజున ఆసుపత్రి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాము. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ వేణు మూర్తి ట్రస్ట్ బోర్డు సభ్యులు డా. టి.మురళీధర్ రావు, మొత్తం సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. మురళీధర్ రావు మాట్లాడుతూ సిబ్బంది యొక్క అంకితభావాన్ని అభినందించారు. చైర్మన్ మాట్లాడుతూ అందరి అంకితభావాన్ని కొనియాడారు.













# 37వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా

Dear Friends

I am happy to announce that we are introducing the Pediatric Eye Department to our Rekurthy Eye Hospital where we treat Squint, Pediatric Ophthalmology and Neuro-Ophthalmology this department will function from 4-3-2024. This department will function once a month for the details please contact 76739 83940 please advise needy patients.

**KONDA VENU MURTHY**
Chairman
Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital.

# రేకుర్తి కంటి ఆసుపత్రిలో ప్రత్యేక పిల్లల విభాగం

గత 36 సంవత్సరాలుగా పేద ప్రజల గురించి కంటి చికిత్స విభాగంలో పలు నూతన విభాగలను ప్రారంభిస్తూ వస్తోంది. అందులో భాగంగా చిన్న పిల్లల్లో కంటి సమస్యల గురించి, సేవలందించడం కోసం పిల్లల కంటి విభాగం ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి సంతోశిస్తున్నామని ఆసుపత్రి చైర్మెన్ కొండా వేణు మూర్తి తెలియజేశారు. ఈ విభాగంలో పిల్లలకు కంటి వైద్యం, మెల్ల కన్ను మరియు కంటి నరాలకు సంబంధించిన సమస్య, పిల్లల్లో కంటి గురించి పలు సమస్యలకు ఆధునిక వైద్యం కోసం రేకుర్తి కంటి ఆసుపత్రిని సందర్శించాలని కోరారు.

ఇప్పటి వరకు రేకుర్తి కంటి ఆసుపత్రి ద్వారా 7,90,000 రోగులను పరీక్షించడం జరిగింది. 1,90,000 క్యాటరాక్టు మరియు ఇతర ఆపరేషన్లు మరియు సుమారుగా 8000 గ్రామాల్లో వైద్య శిభిరాలు నిర్వహించడం జరిగింది. కాట్రాక్టు సర్జరీస్ కాకుండా రెటిన మరియు గ్లాకోమా సంబంధించిన విభాగాలను ప్రారంభించడం జరిగింది. కరీంనగర్లో అందుబాటులో లభ్యం కాని కంటి వైద్యం కోసం మా ఆసుపత్రిని సంప్రదించండి. చాలా తక్కువ ఖర్చుతో లాభపేక్ష లేకుండా నడుపుతున్న వైద్యశాల. అందరూ సహకరించి అవసరార్థులకు వైద్యం అందేలా కృషి చేద్దాం.

**వివరాలకు మొబైల్ నంబరు 76739 83940 ద్వారా సంప్రదించగలరు.**

# LIC సంస్థచే బస్సు విరాళం

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఉదార నేత్రవైద్యశాల సేవలు పేదలకు అవసరార్థులకు మరింత అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో ఎప్పటికప్పుడు సౌకర్యాలను మెరుగుపర్చుకుంటూ అందరికీ అనుకూలమైన సౌకర్యవంతమైన సేవలందిస్తున్నది. పేదలకు సేవలందించడానికి దాతలనుండి వివిధ రకాల విరాళాలను సేకరిస్తుంది. ఇందులో భాగంగా ఆసుపత్రికి ఒక నూతన బస్సు కావాలనే ఉద్దేశ్యంతో LIC కరీంనగర్ వారిని సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించి సుమారు 20 లక్షలకు పైగా విలువైన బస్సును విరాళంగా అందించారు. ఈ విరాలమందించడంలో, అన్ని దగ్గరుండి బస్సును మంజూరు చేయించడంలో ఎంతో శ్రమించిన కరీంనగర్ మానేరు ఛార్టర్ ప్రెసిడెంట్ మరియు LIC development Officer అయిన లయన్ సింగిరెడ్డి వాసుదేవరెడ్డి గారికి, లయన్ సింహరాజు కోదండరాం, లయన్ అనంతుల శివప్రసాద్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.





## ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు


గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్ను లకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.



**14 మార్చి 2024**
**డా. పావని రెడ్డి**
**రెటినోపతి సేవలు**

# నేత్రజ్యోతి

### ...కంటి చూపును బహుమతిగా ఇవ్వండి




మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవాభావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీ యొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాళమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.

Facebook ద్వారా మన హాస్పిటల్ గురించిన డాక్యుమెంటరీ వీడియో సుమారు 8,09,926 మంది వీక్షించారు. మరి మీరు కూడా చూడండి ఆలస్యమెందులకు.

**https://youtu.be/MVczFlyo17Q**

**https://youtu.be/yTG2TnnSmt4?si=WA4OSI5ylJCBVs3f**

# అవుట్ రీచ్ క్యాంపుల సమాచారం

**3 ఫిబ్రవరి 2024, తేలుకుంట శిబిరం**

3వ తేదీ ఫిబ్రవరి మాసంలో తేలుకుంట గ్రామంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో20 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.





**6, ఫిబ్రవరి 2024, కన్నాపూర్**

6వ తేదీ, ఫిబ్రవరి మాసంలో కన్నాపూర్ గ్రామంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 110 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో21 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.



**7వ ఫిబ్రవరి 2024, గొల్లపల్లి**

7వ ఫిబ్రవరి మాసంలో గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిభిరంలో 80 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 5 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్ లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది



**9, ఫిబ్రవరి 2024, చిన్నూర్**

9వ తేదీ ఫిబ్రవరి మాసంలో చిన్నూర్ గ్రామంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 148 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 26 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.



# అవుట్ రీచ్ క్యాంపుల సమాచారం

### 10, ఫిబ్రవరి 2024, కోరట్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల ఆధ్వర్యంలో 10వ తేదీ ఫిబ్రవరి మాసంలో కోరుట్ల పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 10 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.






### 13, ఫిబ్రవరి 2024, సుల్తానాబాద్

లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో 13వ తేదీ ఫిబ్రవరి మాసంలో సుల్తానాబాద్ పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 90 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 7 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

### 14, ఫిబ్రవరి 2024, నాగిరెడ్డిపూర్

తేదీ 14 ఫిబ్రవరి మాసంలో నాగిరెడ్డిపూర్ గ్రామంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 115 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 12 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

### 16, ఫిబ్రవరి 2024, భీమారం

తేదీ 16 ఫిబ్రవరి మాసంలో భీమారం గ్రామంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 130 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 21 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

### 17, ఫిబ్రవరి 2024, లక్సెట్టిపేట

తేదీ 17 ఫిబ్రవరి మాసంలో లక్సెట్టిపేట పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 180 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 30 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

# అవుట్ రీచ్ క్యాంపుల సమాచారం

### 20, ఫిబ్రవరి 2024, పెగ్గెర్ల

తేదీ 20 ఫిబ్రవరి మాసంలో పెగ్గెర్ల గ్రామంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 160 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 31 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.



### 21, ఫిబ్రవరి 2024, లక్సెట్టిపేట

తేదీ 21 ఫిబ్రవరి మాసంలో లక్సెట్టిపేట పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 180 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 33 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

### 23, ఫిబ్రవరి 2024, చెన్నూర్

తేదీ 23 ఫిబ్రవరి మాసంలో చెన్నూర్ పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 160 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 29 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

### 26, ఫిబ్రవరి 2024, కోరుట్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో తేదీ 26 ఫిబ్రవరి మాసంలో కోరుట్ల పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 160 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 29 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

### 27, ఫిబ్రవరి 2024, చెన్నూర్

తేదీ 27 ఫిబ్రవరి మాసంలో చెన్నూర్ పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 160 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

### 28, ఫిబ్రవరి 2024, పెద్దపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో తేదీ 27 ఫిబ్రవరి మాసంలో పెద్దపల్లి పట్టణంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఇందులో సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 19 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

# లయన్స్ క్లబ్ మిత్రులకు ముఖ్య వినతి

మీరు ఎంతో శ్రమకోర్చి, మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి పేద ప్రజల కొరకు చేస్తున్న సేవ అభినందనీయం. మీ యొక్క సేవకు తగిన ప్రాచుర్యం తేవాలనే తలంపుతో ఈ పత్రిక ప్రచురిస్తున్నాము. కాబట్టి దయచేసి మీరు నిర్వహించే నేత్ర వైద్య శిబిరాల యొక్క సమాచారం, అనగా నేత్ర వైద్య శిబిరం ఎక్కడ నిర్వహించినది, పాల్గొన్న లయన్స్ అధికారులు, సభ్యులు మరియు ఇతర గ్రామ అధికారుల పేర్లతో పాటు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు మరియు శస్త్ర చికిత్స ఎంత మందికి చేయించారు మొదలగు వివరాలు మరియు కనీసం రెండు ముఖ్యమైన ఫోటోలు మీ క్లబ్ బ్యానర్ కనిపించే విధంగా తీసుకొని మా ఈమెయిల్ కు లేదా వాట్సప్ ద్వారా పంపించండి.

**Email: kvm5678@gmail.com**
**వాట్సప్ నంబరు: 63097 20222**
**www.ruraleye.org**

## Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

## FEBRUARY PERFORMANCE

- Total outreach camps conducted - 19
- Total OP saw - 2406
- Total surgeries performed - 867 (Paying- 547 Free- 320)
- Retina OP-89
- OCTs-58
- Injections - 15
- Green Laser -4
- VFA - 2
- Squint
- OP - 44
- Surgery - 1

**Konda Venu Murthy**
Chairman

# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢేకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

- మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటి శుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తుంది.
- ప్రతి నెలా క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- వారానికి నాలుగుసార్లు ప్రజలవద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము.
- నేత్ర శిబిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- డయాబెటీస్ రెటీనోపతి, గ్లకోమ మరియు మెల్లకన్నుసమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం 100 పడకలు అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం వైద్యులు 6
- మొత్తం సిబ్బంది 55
- ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది.
- ISO 9001 గ్రీన్ సర్టిఫికెట్ పొందడం జరిగినది.
- రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది.
- ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్కమ్టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి

# ఆపరేషన్ తర్వాత రోగులకు కొన్ని సూచనలు

## Do's చేయవలసినవి

1. Follow medicine as advised by the Doctor

   డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడవలెను.

2. Bring all the prescribed medicines and discharge card every time you come to Hospital.

   మీకు ఇచ్చిన చీటీని మరియు డిశ్చార్జ్ కార్డును ఆసుపత్రికి వచ్చిన ప్రతిసారి తీసుకొని రావలెను.

3. Wash your hands properly and instill one drop of the prescribed medicine.

   చేతులు శుభ్రంగా కడిగి, రోగికి వ్రాసి ఇచ్చిన కంటి చుక్కల మందును ఒక చుక్క మాత్రమే కంటిలో వేయండి.

4. Give a gap of 10-15 minutes between two different eye drops.

   రెండు రకాల చుక్కల మందుల మధ్యన కనీసం 10-15 నిమిషాల వ్యవధి ఇవ్వండి.

5. Use goggles to avoid discomfort from glare and dust for one month.

   కాంతి లేదా వెలుతురు నుండి, దుమ్ము నుండి కంటిని కాపాడడానికి నల్ల అద్దాలు ఒక నెలవరకు వాడండి.

6. You can take your normal diet.

   మీరు ఎప్పటిలాగానే రోజు తినే ఆహారం తీసుకోవచ్చు.

7. You can watch TV/Read/Write.

   మీరు టీవీ చూడడం, చదవడం వ్రాయడం చేయవచ్చు.

8. You can brush and shave. Take care to avoid entry of water into eyes.

   మీ కంటి లోనికి నీరు పోకుండా షేవింగ్ చేసుకోవడం, పళ్ళు తోముకోవడం చేయవచ్చు.

## Don'ts - చేయకూడనివి

1. Do not discontinue medication for any reason.

   ఏ కారణం చేతనైనా కంటి చుక్కల మందు కాని మాత్రలు కాని వేసుకోవడం ఆపకూడదు.

2. Do not rub your eyes. Do not touch the eye with anything like hand kerchief, cloth or tissue paper.

   మీ కంటిని రుద్దటం, కళ్ళు తుడవడానికి చేతి రుమాలు, బట్ట, టిష్యూ పేపర్ లాంటివి వాడటం చేయకూడదు.

3. Do not neglect any general acute infections like Cold, Cough. Consult your doctor immediately.

   జలుబు, దగ్గు, మొదలగు తీవ్రమైన అంటూ వ్యాధులు ఉన్నట్లయితే మీ డాక్టరు వద్దకు వెళ్లడంలో అశ్రద్ధ చేయకండి.

4. Do not lift heavy things in the first week after Surgery.

   కంటి ఆపరేషన్ అయిన తర్వాత మొదటి వారంలో ఎలాంటి బరువులు ఎత్తకూడదు.

5. Do not take head bath for 2 weeks. Do not splash water to wash your eyes for two weeks.

   కంటి ఆపరేషన్ అయిన తర్వాత రెండు వారాల పాటు తల స్నానం చేయకూడదు. కళ్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.

6. Avoid chewing tobacco / Betelnuts etc., Smoking & Drinking Alcohol for one month.

   ఒక నెల వరకు పొగాకు, జర్దా మరియు వాటి ఉత్పత్తులు, వక్కలు నమలడం, పొగ త్రాగడం, మద్యపానం లాంటివి చేయకూడదు.

7. Do not put the eye drops in the other eye prescribed for the operated eye.

   ఆపరేషన్ చేసిన కంటి కొరకు వ్రాసిన చుక్కల మందు ఆపరేషన్ చేయని కంట్లో వేయకూడదు.